


నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

21 శనివారం నవంబర్ 2026 పేజీలు: 3

ప్రజాభిప్రాయ సేకరణ చట్టవిరుద్ధం..

- మళ్లీ నిర్వహించాలి..
- అక్రమ నిర్బంధాలు, ఆటంకాల మధ్య తూతూమంత్రంగా ప్రక్రియ..
- వీర్లపాలెంలో తీవ్ర ఉద్రిక్తత..
- పిటిషనర్లు, ప్రజా సంఘాల ఆగ్రహం



దామరచర్ల, నవంబర్ 20, సత్యనిష్ఠ: నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామ పరిధిలో ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించి శుక్రవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ (పబ్లిక్ హియరింగ్) తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసుల అడ్డంకులు, అక్రమ నిర్బంధాల నడుమ ఈ ప్రక్రియ పూర్తిగా చట్టవిరుద్ధంగా జరిగిందని హై కోర్టు పిటిషనర్లు, స్థానికులు, ప్రజా సంఘాలు మండిపడ్డాయి. శుక్రవారం జరిగిన ప్రక్రియను రద్దు చేసి, ప్రజాస్వామ్యబద్ధంగా మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

హైకోర్టు ఆదేశాలు బేఖాతరు..

నవంబర్ 20న తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణపై స్టే ఇవ్వాలని కోరుతూ వీర్లపాలెం గ్రామానికి చెందిన రమావత్ వినోద్ కుమార్, నేనావత్ సిపాయి, కట్టెబోయిన నాగరాజు, రమావత్ వినోద్, గుంజ రమేష్, నక్క శ్రీనివాస్, ధీరావత్ శ్రీను నాయక్ లతో కూడిన ఏడుగురు పిటిషనర్లు తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ (డ్రౌ చీశే. 39207 శీట 2026) దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం (నవంబర్ 19) జస్టిస్ బి. విజయన్ రెడ్డి, జస్టిస్ గడి ప్రవీణ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంటూనే పిటిషనర్లు నవంబర్ 12, 13 తేదీలలో సమర్పించిన అభ్యంతరాలను పర్యావరణ ప్రభావ అంచనా (EIA) నోటిఫికేషన్ (S.O. 1533(E), తేదీ: 14.09.2006) నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులకు పంపించి, చట్టప్రకారం పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలి తరఫు న్యాయవాది చేసిన విజ్ఞప్తిని నమోదు చేస్తూ ధర్మాసనం పిటిషన్‌ను పరిష్కరించింది.

పోలీసుల తీరుపై బాధితుల ఆగ్రహం:

క్షేత్రస్థాయిలో ఇందుకు విరుద్ధంగా వ్యవహరించారని బాధితులు ఆరోపించారు. ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా తమ అభిప్రాయాలు, అభ్యంతరాలను నమోదు చేసేందుకు ప్రయత్నించిన ఇద్దరు పిటిషనర్లకు ఆర్డిఓ అవకాశం కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత కంపెనీ ఒత్తిళ్లకు తలొగ్గి కొందరు స్థానికులను పోలీసులు ముందస్తుగా అక్రమంగా స్టేషన్లలో నిర్బంధించారని మండిపడ్డారు. ప్రజలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను తెలియజేసే అవకాశం లేకుండా, అక్రమ నిర్బంధాల మధ్య నిర్వహించిన ఈ సేకరణకు చట్టబద్ధత లేదని స్పష్టం చేశారు. అక్రమ నిర్బంధాలపై తక్షణమే విచారణ జరిపి, స్థానిక ప్రజలందరూ నిర్భయంగా పాల్గొనేలా మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని పిటిషనర్లు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.

దేవరకొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్‌డీపీఓ శ్రీనివాసరావు

- ఎఫ్ఐఆర్‌లు, కేసు రికార్డులు, స్టేషన్ డైరీ పరిశీలన
- ప్రజలకు సమయానికి, వినయపూర్వకంగా సేవలు అందించాలి
- మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి



దేవరకొండ, నవంబర్ 20 (సత్యనిష్ఠ)దేవరకొండ: దేవరకొండ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎం.వి. శ్రీనివాస రావు స్థానిక దేవరకొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌లు, కేసు రికార్డులు, స్టేషన్ డైరీ, అరెస్ట్ రిజిస్టర్, ప్రిజనర్ రిజిస్టర్ మరియు ఇతర అధికారిక రికార్డులను పరిశీలించారు. కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి నివేదికల సమర్పణ, కోర్ట్ డైరీ ప్రక్రియలు మరియు రికార్డుల నవీకరణపై సమీక్ష జరిపారు. అలాగే స్టేషన్‌లో పనిచేస్తున్న సిబ్బంది విధుల నిర్వహణ, పనితీరు, క్రమశిక్షణ, యూనిఫాం, వ్యక్తిగత రికార్డులు, డ్యూటీ చార్టులపై సమీక్షించారు మరియు ప్రజలకు సమయానికి, వినయపూర్వకంగా సేవలు అందించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను తీవ్రంగా స్వీకరించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని, మహిళలు, పిల్లలు, వృద్ధులు మరియు బలహీన వర్గాల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాల విచారణ మరియు ప్రజల సహకారంతో పోలీసింగ్ మెరుగుపరచడంపై దృష్టి సారించాలని తెలియజేశారు. ఈ క్రమంలో ఆయన వెంట స్టేషన్ ఇంచార్జి ఆఫీసర్, ఎస్ఐ, ఏఎస్ఐ, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కీతవారిగూడెంలో 80 మందికి నూతన ఆసరా పింఛన్లు, సీఎంఆర్ చెక్కుల పంపిణీ

- నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం- పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ



సత్యనిష్ఠ-గరిడేపల్లి: గరిడేపల్లి మండలంలోని కీత వారిగూడెం గ్రామంలో నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్లు, సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ రాష్ట్ర సివిల్ సప్లై, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన 80 మందికి నూతన పింఛన్లు మంజూరు కాగా, ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్లు, సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. ముఖ్యంగా వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పింఛన్లు అందజేశారు. అదేవిధంగా ప్రజా ప్రభుత్వంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో 60 మందికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పథకాల మంజూరు కోసం ఎవరైనా లబ్ధిదారుల నుంచి డబ్బులు డిమాండ్ చేసినా, తీసుకున్నట్లు రుజువైతే సంబంధిత పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ చిత్తలూరు వీరస్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి జానకమ్మ, వార్డు సభ్యుడు హరిబాబు, షేక్ నాగుల్ మీరా, ముత్తినేని సోమయ్య, బాల్దూరి అంజయ్య, ముత్తినేని సురేష్, బాదె నరసయ్య, కీత నవీన్, పాలెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కుల మతాలకు అతీతం జనయేత్రీ ఫౌండేషన్..

- సాదియా మెహక్ పుట్టినరోజు పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు..
- మీరందరూ ఆశీస్సులు అందజేయాలి..
- నిరుపేదలకు అండగా ఐదేళ్ల సేవా ప్రస్థానం..
- ఫౌండేషన్ అధినేత మునీర్ అహ్మద్ షరీఫ్..



సత్యనిష్ఠ,మిర్యాలగూడ, నవంబర్ 20: ఐదేళ్లుగా కులమతాలకు అతీతంగా నిరుపేదలకు అండగానిలుస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనయేత్రీ ఫౌండేషన్ ఆరో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా ప్రత్యేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అదేవిధంగా మా కుమార్తె సాధియా మెహక్ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాల ద్వారా ఆమెకు ఆశీస్సులు అందించాలని సంకల్పించాము. ఈ సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలకు ఫౌండేషన్ సభ్యులు, మిత్రులు, దాతలు, శ్రేయోభిలాషులందరినీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము. కార్యక్రమాల వివరాలు 21 నవంబర్ 2026, శనివారం ఉదయం 7 గం ల 30 నిమిషాలకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ. ఉదయం 8.00 గంటలకు లైన్స్ క్లబ్ వారి సహకారంతో ఏరియా హాస్పిటల్ లో పేషంట్ల కొరకు వచ్చిన అటెండెన్స్ కు అల్పాహార పంపిణీ కార్యక్రమం. మధ్యాహ్నం 3 గంటలకు ఆవంతీపురం బధిరుల పాఠశాలలో విద్యార్థులకు పండ్ల పంపిణీ. ఈ సేవా కార్యక్రమంలో మీరంతా పాల్గొని, మా కుమార్తె సాధియా మెహక్‌కు మీ అమూల్యమైన ఆశీస్సులు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ తెలిపారు.

మూగజీవాలకు ప్రాణం పోస్తున్న జాతీయ ఉత్తమ పశు వైద్యాధికారి అవార్డు గ్రహీత



కోదాడ – నవంబర్ 20 (సత్యనిష్ఠ) మూగజీవాలకి ప్రాణం పోస్తున్న జాతీయ ఉత్తమ పశు వైద్య అధికారి అవార్డు గ్రహీత మరియు అసిస్టెంట్ డైరెక్టర్ పశుసంవర్ధక శాఖ కోదాడ పి.పెంటయ్య, 30 సంవత్సరాలు గా పశు వైద్యాధికారిగా కోదాడ పరిసర ప్రాంతాలలోనే కాకుండా తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల మూగ జీవాలకు ప్రాణం పోస్తున్న గొప్ప సేవా తత్పరుడు డాక్టర్ పెంటయ్య అని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. కుక్కలకు వెన్నెముక సర్జరీ ద్వారా వైద్యం అంద జేయడం, ఆవు కడుపులో నుండి 190 కేజీల ప్లాస్టిక్ తీసివేయడం, గొర్రె కడుపులో నుండి 5 కేజీల ప్లాస్టిక్ తొలగించడం, ఆపదలో ఉన్న మూగ జీవాలకు ఎన్నో సర్జరీల ద్వారా ప్రాణం పోస్తున్న ప్రాణ దాత, కోదాడ లోని పశు వైద్యశాలలో అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేస్తున్న డా:పెంటయ్య ను మర్యాద పూర్వకంగా కలిసి సూర్యాపేట జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు తో కలిసి శాలువాతో సన్మానించి స్వీట్స్ అందజేసిన కోదాడ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు, ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి సురేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా ఎర్నేని వెంకటరత్నం బాబు 75వ జన్మదిన వేడుకలు

- **75 వసంతాలు పూర్తి చేసుకుని 76వ వసంతంలోకి అడుగుపెట్టిన బాబు**

కోదాడ – నవంబర్ 20 (సత్యనిష్ఠ) సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణం లోని స్థానిక శకుంతల ఆవరణలో ఎర్నేని వెంకటరత్నం బాబు జన్మదిన వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. 75 వసంతాలు పూర్తి చేసుకుని 76వ వసంతం లోకి అడుగు పెట్టిన సందర్భంగా అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ఎర్నేని వెంకటరత్నం బాబు గతంలో కోదాడ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పలుమార్లు బాధ్యతలు నిర్వహించడంతో పాటు కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర స్థాయి నాయకుడిగా వివిధ హోదాల్లో ప్రజలకు సేవలందించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించు కుని అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్‌పర్సన్ మల్లేశ్వరి, బాబు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోళ్ల వీరారెడ్డి ఎల్ఐసి తదితరులు పాల్గొన్నారు.

సీత పెద్దమ్మ మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది: రవీంద్ర కుమార్

- **దుగ్యాలలో భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు**
- **కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే**
- **బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరు**



పి.ఏ పల్లి, నవంబర్ 20 (సత్యనిష్ఠ): పి.ఏ పల్లి: పి.ఏ పల్లి మండలం దుగ్యాల గ్రామానికి చెందిన సీత పెద్దమ్మ మృతి చాలా దిగ్భ్రాంతికి గురి చేసిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దుగ్యాల గ్రామంలో సీత పెద్దమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి, స్థానిక సర్పంచ్ ఆడెపు నగేష్, కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, బొడ్డుపల్లి మహేందర్, రామావత్ దామోదర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలవరం జిల్లా నూతన చైర్‌పర్సన్ వంతల రాజేశ్వర్‌కు ఘన సన్మానం



విఆర్ పురం–సత్యనిష్ఠ : పోలవరం జిల్లా నూతన చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీమతి వంతల రాజేశ్వర్ గారిని పలువురు నాయకులు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరైన వీఆర్‌పురం మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, టీడీపీ ఎస్టీ సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సోడే మధుసూదన్ రావు, తుర్రం తమ్మయ్య, రాము, బీజేపీ నాయకులు రాజబాబు తదితరులు నూతన చైర్‌పర్సన్ వంతల రాజేశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పోలవరం జిల్లా అభివృద్ధితో పాటు గిరిజన ప్రాంతాల సమస్యల పరిష్కారానికి నూతన చైర్‌పర్సన్ కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ జిల్లా మండలాల అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ జనసేన నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన చైర్‌పర్సన్‌కు అభినందనలు తెలిపారు.

నూతన జిల్లా పోలవరం జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్‌గా వంతల రాజేశ్వరి ప్రమాణ స్వీకారం



రంపచోడవరం–సత్యనిష్ఠ

పోలవరం నూతన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా వంతల రాజేశ్వరి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించి న ప్రత్యేక కార్యక్రమంలో ఉన్నతాధికారుల సమక్షంలో ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన చైర్‌పర్సన్ వంతల రాజేశ్వరి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి, సహకరించిన ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, ముఖ్యంగా ఏజెన్సీ మరియు మారుమూల గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్య, వైద్యం, రహదారుల అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తానని ఆమె స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని మండలాలను కలుపుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.

మొలుగూరి ప్రశాస్తయ పలువురి జన్మదిన శుభాకాంక్షలు

కోదాడ – నవంబర్ 20 (సత్యనిష్ఠ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ పరిధిలోని నడిగూడెం మండల కేంద్రానికి చెందిన మొలుగూరి ప్రసాస్థయ, (మొలుగురి గోపి) వ్యవసాయ సీనియర్ జర్నలిస్ట్, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుల దంపతుల పుత్రిక పుట్టినరోజు సందర్భంగా కోదాడ నియోజక వర్గ వ్యాప్తంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. వారి కుమార్తెకు బంధువులు, అభిమానులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు మీడియా ప్రతినిధులు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



అంగన్వాడీ ఉద్యోగుల హక్కుల సాధనకు ఆడెపు వరలక్ష్మి కొత్త శంఖారావం

రాష్ట్రవ్యాప్త సంఘం ఆవిర్భావం.. వ్యవస్థాపక అధ్యక్షురాలిగా ఆడెపు వరలక్ష్మి





నల్లగొండ, నవంబర్ 20, సత్యనిష్ఠ

నల్లగొండ: తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ ఉపాధ్యాయులు, సహాయకులు, ఇతర ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఆడెపు వరలక్ష్మి అంగన్వాడీ ఉపాధ్యాయులు మరియు ఉద్యోగుల సంక్షేమ సంఘానికి శ్రీకారం చుట్టారు.

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులందరికీ అండగా నిలిచేందుకు స్వతంత్ర సంఘంగా ఈ నూతన సంఘాన్ని స్థాపించారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని గంటసాల కళావేదికలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సంఘాన్ని అధికారికంగా ప్రారంభించడంతో పాటు నూతన రాష్ట్ర కమిటీని వ్యవస్థాపక అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మి ఆధ్వర్యంలో ఎంచుకోవడం జరిగింది. అంగన్వాడీ ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఆడెపు వరలక్ష్మి గత 13 సంవత్సరాలుగా నిరంతర పోరాటాలు నిర్వహిస్తున్నారు. గతంలో చిన్న అంగన్వాడీ ఉపాధ్యాయుల సంఘం పేరుతో ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తూ రాష్ట్రవ్యాప్తంగా చిన్న అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా మెరుగుపరచించడంలో కీలక పాత్ర పోషించారు. చిన్న అంగన్వాడీల మెరుగుదల లక్ష్యం నెరవేరిన నేపథ్యంలో, ఇక రాష్ట్రంలోని అంగన్వాడీ ఉపాధ్యాయులు, సహాయకులు, ఇతర ఉద్యోగులందరి సమస్యల పరిష్కారం కోసం విస్తృత స్థాయిలో పనిచేయాలనే సంకల్పంతో నూతన సంఘాన్ని స్థాపించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నూతన సంఘం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఐక్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు. త్వరలోనే నూతన రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సంబంధిత శాఖ సంచాలకులను కలిసి అంగన్వాడీ ఉద్యోగుల ప్రధాన సమస్యలు, డిమాండ్లతో కూడిన తొలి వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గంటసాల కళావేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికలు నిర్వహించారు. సంఘ వ్యవస్థాపక అధ్యక్షురాలిగా ఆడెపు వరలక్ష్మి నాయకత్వంలో రాష్ట్ర కమిటీ సభ్యులుగా రేణుక, శోభ, సునీత, లక్ష్మి, కవిత, జ్యోతి, వనమాల, వెంకట రమణ, శోభ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన అంగన్వాడీ ప్రతినిధులు పాల్గొని నూతన సంఘం ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన బీసీ జేఏసీ చైర్మన్ జాజుల లింగం గౌడ్

- **శ్రీనివాస్, రేణుకల వివాహ వేడుకకు హాజరు**



మిర్యాలగూడ, నవంబర్ 20, సత్యనిష్ఠ: మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు బైపాస్ రోడ్డులో ఉన్న జెఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నీలకంఠం అయోధ్య, భాగ్యమ్మల కుమారుడు శ్రీనివాస్, రేణుకల వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బీసీ జేఏసీ చైర్మన్ జాజుల లింగం గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ఉన్నారు.

సత్యసాయి బాబా 101వ జన్మదినోత్సవ వేడుకలు

నల్గొండలో రెండు రోజులపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు



నల్గొండ, నవంబర్ 21, సత్యనిష్ఠ: భగవాన్ శ్రీశ్రీ సత్యసాయిబాబా వారి 101వ జన్మదినోత్సవ వేడుకలు నల్గొండ పట్టణంలోని రాఘవేంద్రకాలనీ, హైదరాబాద్ రోడ్డు నందు గల శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక సేవా కేంద్రము నందు నవంబర్ 22 ఆదివారం నుండి నవంబర్ 23 సోమవారం వరకు అతి వైభవంగా జరుపబడును. కావున సాయి భక్తులు, ఆధ్యాత్మిక సేవాతత్పరులు, భగవత్ బంధువులు ఈ దివ్య జన్మదినోత్సవ వేడుకలలో పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందగలరని శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ తెలిపారు.నవంబర్ 22 ఆదివారం ఉదయం 5 గంటలకు ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, ఉదయం 9.30 నిల నుండి మందిరం నుండి పల్లకీ సేవ జరుగును. నవంబర్ 23 సోమవారం ఉదయం 5 గంటలకు ఓంకారం, సుప్రభాతం, అభిషేకం, నగర సంకీర్తన, ఉదయం 6.30 లకు వేదాలకు 101 దుప్పట్ల పంపిణీ, మధ్యాహ్నం 12.50 నిల నుండి మహా నారాయణసేవ జరుగును. ఈ సేవ ఒంటి స్తంభం శిఖరాలయం ఎదురుగా, స్టార్ ఫంక్షన్ హాల్ దగ్గర, మునుగోడు రోడ్డులోని కెఎన్ఆర్ గృహము వద్ద జరుగును. సాయంత్రం 5.30 నిలకు వేద పారాయణం, 6 గంటలకు భగవన్నామ సంకీర్తనలు, 6.30 నిలకు స్వాగతోపన్యాసము, 6.35 నిలకు జ్యోతి ప్రజ్వలన, 6.40 నిలకు కన్వీనర్ గారిచే వార్షిక నివేదిక, 6.45 నిలకు స్వామి వారి జన్మదిన కేక్ కటింగ్, 6.50 నిలకు శ్రీ భిక్షమయ్య గురూజీ గారిచే ఆధ్యాత్మిక సందేశం, 7.15 నిలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 7.45 నిలకు బహుమతి ప్రదానం, మహా హారతి, ప్రసాద వితరణ జరుగును.

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సభవిజయవంతం

వీర్లపాలెంలో సోహమ్ వ్యవసాయ పరిశ్రమల పథకంపై ప్రజల అభిప్రాయాలు





వీర్లపాలెం/ దామరచర్ల నవంబర్ 20, సత్యనిష్ఠ: రోజుకు ఆరు వందల వేల లీటర్ల ఇథనాల్ కర్మాగారం ఏర్పాటుకు ప్రతిపాదన

నల్గొండ జిల్లా, దామరచర్ల మండలం, వీర్లపాలెం గ్రామంలో రోజుకు ఆరు వందల వేల లీటర్ల ఇథనాల్ లేదా రోజుకు నాలుగు వందల వేల లీటర్ల ఇథనాల్ + రోజుకు రెండు వందల వేల లీటర్ల అదనపు తటస్థ మద్యం ను ఉత్పత్తి చేసే రోజుకు ఆరు వందల వేల లీటర్ల ధాన్యాల ఆధారిత మద్యం తయారీ కర్మాగారంతో పాటు పదిహేను మెగావాట్ల సహ ఉత్పత్తి విద్యుత్ కేంద్రం ను కూడా ఏర్పాటు చేయుటకు మెసర్స్ సోహమ్ వ్యవసాయ పరిశ్రమల అంతర్గత సంస్థ ప్రతిపాదించింది.

పథకం ప్రాంతంలోనే సభ నిర్వహణ

ప్రతిపాదిత పథకం ప్రాంతం సమీపంలో, వీర్లపాలెం గ్రామం, దామరచర్ల మండలం, నల్గొండ జిల్లాలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సభ నిర్వహించారు.

తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో

తేదీ: 20-11-2026 (శుక్రవారం), సమయం: ఉదయం 10:30 గంటలకు ఈ సభ జరిగింది. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం – నల్గొండ వారు ఈ సభను నిర్వహించారు.

స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ నియోజకవర్గంలో పెట్టే పరిశ్రమంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే బి. లక్ష్మారెడ్డి అన్నారు. ఈతనల్ కంపెనీ వల్ల ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా చూసుకోవాలని అన్నారు. ప్రజల గోరిగ మేరకు కంపెనీలు నేర్చుకోవాలని అన్నారు పక్కనే ఉన్న కృష్ణానది నీ కలుషిత కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రజల అభిప్రాయాలను కంపెనీలు గౌరవించాలి ఎమ్మెల్సీ శంకర్ నాయక్

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలను కంపెనీలు గౌరవించాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ జరగకముందు కంపెనీలు ప్రజలతో మంచిగా మాట్లాడుతున్నాయని, ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత ప్రజలను పట్టించుకోవడం లేదని అన్నారు. కంపెనీలలో స్థానిక యువతకు వారి అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డిఓ, పొల్యూషన్ బోర్డు ఈ ఈ వెంకన్న, స్థానిక నాయకులు వెంకటేశ్వర్లు, ఆంజనేయ, ఇమామ్ బి,తాటికొండ సత్తిరెడ్డి,చంద్రశేఖర్, నాగసేనారెడ్డి ,సునంద రెడ్డి,నవీన్ కుమార్ పాల్గొన్నారు.